

# లేఖలు

e-mail:

## ఆదర్శ నాయకుడికి నివాళి

'ఆదివారం వార్త'లో 'బసు జీవితం మహత్తర ఘట్టం' ప్రత్యేక వ్యాసం బాగుంది. ఆ మహనీయుని జీవిత విశేషాలు తెలుసుకున్నాం. అయిదుసార్లు ముఖ్యమంత్రిగా ఎన్నికైన ఏకైక రాజకీయవేత్త అయిన జ్యోతిబసును కోల్పోవడం బెంగాల్ వాసులకే కాదు, యావత్ దేశ ప్రజలకే తీరని లోటు. ఇలాంటి మంచి పరిపాలనాదక్షులు చాలా అరుదు.

**– ఆచార్య నూతి నారాయణరావు,**
గడ్డిఅన్నారం, హైదరాబాద్

* కమ్యూనిస్టు యోధుడు, పశ్చిమ బెంగాల్ మాజీ ముఖ్యమంత్రి, దివంగత జ్యోతిబసు జీవితం నేటి నాయకులకు ఆదర్శప్రాయంగా నిలుస్తుంది. నిబద్ధతే ప్రధానంగా, నిజాయితీ తోకూడిన ఆయన పాలనే అతడిని దేశ రాజకీయాలలో కీలక నేతగా ఎదిగేలా చేసింది.

**– శ్రీరామ్ సబ్బిశెట్టి,**
వేములపాలెం, తూర్పుగోదావరి జిల్లా

* కమ్యూనిజం సిద్ధాంతాలను అనుసరిస్తూ– 23 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా పనిచేసిన కురువృద్ధుడు జ్యోతిబసుపై అందించిన ప్రత్యేక వ్యాసం ఆయన జీవితంలోని మహత్తర సంఘటనలను తెలియజేసింది. ఆయన ఇతర నాయకులందరికీ ఆదర్శప్రాయుడు. ఎర్రమందారాల వనంలో మల్లెపూవు లాంటి వ్యక్తి జ్యోతిబసు. ఆయన జీవిత చరిత్రను వ్యాసకర్త టూకీగా, చక్కగా తెలిపారు.

**– కౌండిన్య,**
చిట్యాల, నల్గొండ జిల్లా

* కురువృద్ధుడు జ్యోతిబసు జీవితంలోని మహత్తర ఘట్టాలు అక్షర సత్యాలు. క్రమశిక్షణ, రాజకీయ పారదర్శకతలవల్లే ఆయన అన్ని రకాల విజయాలు సాధించారు.

**– బేగం గౌసియారెహ్మాన్,**
జమ్మలమడుగు, కడప జిల్లా

## ఆకట్టుకున్న ముఖచిత్రం

అభినయతార భూమిక ముఖచిత్రంతో వెలువడిన ఈ 'ఆదివారం వార్త' అనుబంధం మమ్మల్ని బాగా ఆకట్టుకుంది. 'కలిసుందాం...రా!' కథ సందేశాత్మకంగా ఉంది. 'హైందవ ధర్మ ప్రచారమే పనిగా' బ్లాగ్‌స్పాట్ విశేషాలు కొత్త సంగతులు తెలిపాయి. కవితలు, సృష్టి, చిత్రభారతి బాగా నచ్చాయి.

**– శ్రీకాళహస్తి వెంకటశేషగిరిరావు,**
వాకాడు

## అలరిస్తున్న 'తళుకు', 'బెళుకు'

'తళుకు–బెళుకు' శీర్షికలు ప్రతివారం మమ్మల్ని అలరిస్తున్నాయి. ప్రేమికులమధ్య ఉన్న సమస్యల పరిష్కారానికి అనువైన శీర్షికలను ప్రవేశపెడుతున్నందుకు ఆనందంగా ఉంది.

**– బొడ్డుపల్లి హరికృష్ణ,**
పానగల్

## నోరూరిస్తున్న 'విందు' వంటలు

సినిమాపేర్ల పేరడీ, ప్రేమకథ రోజురోజుకూ ఆకర్షణీయంగా ఉంటున్నాయి. ఫొటోఫీచర్ లో 'మ్యానిప్లేటింగ్ కళాఖండాలు' అమోఘంగా ఉన్నాయి. విందు–పసందులో నోరూరించే కమ్మని వంటకాలు అందిస్తున్నారు.

**– టి.వి.డి.ఎన్.సీతారామారావు,**
విజయవాడ

## ఆణిముత్యం లాంటి సందేశం

భూమిక ముఖచిత్రం అదుర్స్. 'అన్వేషణ' ఆణిముత్యం లాంటి సందేశాన్నిచ్చింది. కరెంట్ అఫైర్స్, వీక్లీ రౌండప్ బావున్నాయి.

**– బి.రాజేశ్వర్,** పొన్కల్

## పుస్తక సమీక్షలు నచ్చుతున్నాయి

'కృతి'లో పుస్తక సమీక్షలు మాకు నచ్చుతున్నాయి. పల్లెజీవన సంస్కృతిని ప్రతిబింబించే జానపద పురాణ ఇతిహాసాలు, సాహిత్య మట్టి పరిమళాలకు అక్షరరూపం కల్పించి అందించడం అభినందనీయం.

**– పొన్నం రాజయ్యగౌడ్,**
ముషీరాబాద్, హైదరాబాద్

## పాత్రల పోషణ ఆసక్తికరం

'కలిసుందాం...రా!' బెజ్జారపు రవీందర్ కథ ప్రస్తుత పరిస్థితులకు అద్దం పట్టింది. పాత్రల పోషణ కథపట్ల ఆసక్తిని కలిగించింది.

**– ఎన్.భీమార్జున్‌రెడ్డి,** నల్గొండ

## 'అదుర్స్' విశేషాలు అదిరాయి

'అద్భుత విజయపథంలో 'అదుర్స్'' చిత్రభారతి వ్యాసం ఆ సినిమాపై చక్కని సమీక్షలా ఉంది. గత కొన్ని రోజులుగా నిరాశలో కొట్టుమిట్టాడుతున్న చిత్రపరిశ్రమకు నిజంగానే మంచి ఊతమచ్చినట్లయింది. చాలారోజుల ఈ చిత్రం ద్వారా జూనియర్ ఎన్టీఆర్ దివంగత ఎన్టీఆర్‌ను గుర్తుకు తెస్తున్నారు.

**– బి.హరికృష్ణ,** పానగల్లు

## జీవితానికి గొప్ప అర్థం చెప్పారు

'సృష్టి'లో 'పెట్టుబడిదారీ విధానానికి ప్రత్యామ్నాయం కమ్యూనిజమే' ఇంటర్వ్యూ బావుంది. స్లవోయి జిజెక్ అభిప్రాయాలను విద్యార్థులు, రాజకీయ నాయకులు, టీచర్లు తప్పక తెలుసుకోవడం ఎంతైనా అవసరం. ఈ వారానికి ఇదే హైలెట్. జిజెక్ జీవితానికి ఉన్న గొప్ప అర్థాన్ని వివరించారు.

**– మేకా కృష్ణమూర్తి,** సూర్యాపేట

## ఆలోచింపజేసే అభిప్రాయాలు

స్లొవేనియన్ తత్వవేత్త స్లవోయ్ జిజెక్ సవివరమైన ఇంటర్వ్యూ ఆసక్తికరమైన అంశాలను వివరించింది. గాంధీ, అంబేడ్కర్‌లనుండి మొదలుకుని పెట్టుబడిదారీ వ్యవస్థ, కమ్యూనిజం వరకు అన్ని అంశాలపైనా ఆయన అభిప్రాయాలు ఆలోచింపదగ్గవిగా ఉన్నాయి. ప్రేమకు ఆయన ఇచ్చిన నిర్వచనం ఆశ్చర్యం కలిగించింది. 'పిచ్చి వంటి ఒక రుగ్మత ప్రేమ' అంటూ నిర్వచించిన ఆయనే అది జీవితాల్ని నాశనం చేస్తుందన్నారు. అదెలానో అర్థం కాలేదు. అయితే, జీవితానికి ఆయన ఇచ్చిన నిర్వచనం మాత్రం ప్రశంసనీయం. ఇటువంటి తత్వవేత్తల ఇంటర్వ్యూలను మేం వార్త మేగజైన్‌నుండి మరిన్ని ఆశిస్తున్నాం.

**– మంచికంటి మణికాంతరావు,**
దరిపెల్లి, నిజామాబాద్ జిల్లా

## ఆదివారం క్విజ్

1. మానస సరోవరం వద్ద పుట్టిన సింధూ నది ఏ సముద్రంలో కలుస్తుంది?
2. ప్రపంచంలోనే అత్యధిక సంఖ్యలో ఓటర్లుగల దేశం ఏది?
3. భారతదేశంలో 'స్పేస్ సిటీ' అని ఏ నగరానికి పేరు?
4. 'బిజినెస్ @ ద స్పీడ్ ఆఫ్ థాట్' పుస్తక రచయిత ఎవరు?
5. దక్షిణ అమెరికా దేశ రాజధాని ఏది?

(సమాధానాలు 7వ పేజీలో)

(సమాధానాలు 7వ పేజీలో)

# 'గీతో'పదేశం




జావేద్